చిన్నతరహా పరిశ్రమలకు సహకారం : ఐటీడీఏ పీవో

సెంట్రింగ్ యూనిట్ సభ్యులకు చెక్కు అందిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 5: గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని తన చాంబర్‌లో మండలంలో మారాయిగూడెం గ్రామానికి చెందిన దుర్గా భవానీ సెంట్రింగ్ యూనిట్ సభ్యులకు ఎంఎస్ఎంఈ యూనిట్ పథకం ద్వారా రూ.25లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన మహిళలు ముందుకొస్తే వారికి ఐటీడీఏ సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు అపకా వెంకటమ్మ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న ఆర్డీవో దామోదరరావు

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబర్ 5: గోదావరి వరదలు పెరుగుతున్నందున భక్తులు అతి ఉత్సాహానికి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు నిర్వహించుకునేలా చర్యలు చేపట్టాలని భద్రాచలం ఆర్డీవో దామోదరరావు అధికారులకు సూచించారు. గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్‌శాఖలతో పాటు ఉత్సవ కమిటీల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఈఈ హరిలాల్, దేవస్థానం ఈఈ రవీందర్, చెంగల్‌రావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 5: శిథిలావస్థకు చేరిన ఆర్టీసీ కొత్తగూడెం బస్టాండుకు మరమ్మతులు చేయించాలని ఆ సంస్థ ఉన్నతాధికారులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. శిథిలావస్థకు చేరిన ఆర్టీసీ బస్టాండును, భవనాలను ఆయన గురువారం పరిశీలించారు. ఆర్టీసీ సీఈతో, ఈఈతో ఫోన్‌లో మాట్లాడారు. బస్టాండ్ నూతన భవన సముదాయానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంతో, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చిస్తానని అన్నారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్లలో లోపాల కారణంగా సిబ్బందికి సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు.

బాధిత రైతులకు పరిహారం ప్రకటించాలి

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5: వరదత బాధిత రైతులకు వెంటనే నష్ట పరిహారం ప్రకటించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని దంతెలబోర, సంగం తదితర ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించి బాధిత రైతులతో మాట్లాడారు. పంట నష్టం అంచనాలతో ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఏవో శంభోశంకర్‌తో చెప్పారు.

మహారాజశ్రీ సత్తుపల్లి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు నందు
O.S.No. 327 / 2020
Between :
IDBI.Bank Ltd. Sathupally Branch ...వాది
కారం సత్తిబాబు ...ప్రతివాది
To,
కారం సత్తిబాబు, S/o. రాములు, వృత్తి : వ్యవసాయం, R/o. మర్రిగూడెం గ్రామము, దమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
పై నెంబరు దావాలో వాది ప్రతివాది పైన వ్యవసాయలోనూ బాపతు బాకీ వుండినందున అట్టి బాకీ వసూలు నిమిత్తము రూ. 1,51,499/-లకు దావాను దాఖలు చేసి వున్నారు. ప్రతివాది అయిన కారం సత్తిబాబు అను వారికి యెన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొని తిరుగుతూ ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ ప్రకటన జారీ చేయడము అయినది. సదరు దావా వాయిదా ది.27-09-2024 తేదీన ఉదయము గం॥10.30ని॥లకు మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని సదరు పైన తెలిపిన కోర్టు వారి యెదుట హాజరై ఏమైన అభ్యంతరములు వున్న యెడల తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియచేయుటమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము
ఇట్లు
కొండపల్లి విజయకుమార్, B.Com, LLB
అడ్వకేట్, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా.
సెల్ : 9346962044

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5: విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. నాయకులు మల్లికార్జునరావు, వీరూనాయక్, వినయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10న 'విద్యార్థి మహాగర్జన'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 10న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'విద్యార్థి మహాగర్జన' నిర్వహించనున్నట్లు పట్టణ కార్యదర్శి సాగర్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు. మహాగర్జనను జయప్రదం చేయాలని కోరారు.

బాలుడు దుర్మరణం

పాల్వంచ, సెప్టెంబర్ 5: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజరకు చెందిన పేరం శశికాంత్ రెడ్డి(17) నడుపుతున్న బైక్, పాల్వంచలోని ఇందిరాకాలనీ వద్ద అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతడి తండ్రి నర్సిరెడ్డి ఫిర్యాదుతో ఎస్సై సుమన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గురువులకు సత్కారం

గుండాల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ కమిటీ సభ్యులు

అశ్వారావుపేట టౌన్: గురువులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దమ్మపేట: కలెక్టర్‌నుంచి అవార్డు అందుకుంటున్న తూముల నాగాచారి

దమ్మపేట, సెప్టెంబర్ 5: మండలవ్యాప్తంగా పాఠశాలల్లో గురు పూజోత్సవాలు జరిగాయి. మండలంలోని మల్కారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ టీచర్ తూముల నాగాచారికి ఉత్తమ ఉపాధ్యా అవార్డు దక్కింది. ఆయన దీనిని కొత్తగూడెంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ నుంచి ఈ అవార్డును అందుకున్నారు.

టేకులపల్లి, సెప్టెంబర్ 5: జిల్లా వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా బేతంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు కె.నాగలక్ష్మికి అవార్డును గురువారం కొత్తగూడెంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రదానం చేశారు. ఆమెను ఎంఈవో ఠాగూర్ రాంసింగ్ తదితరులు అభినందించారు.

అశ్వారావుపేట, సెప్టెంబర్ 5: వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ బాధ్యులు సన్మానించారు.

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 5: పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి సత్కరించి, మెమెంటోలు అందించారు.

చంద్రుగొండ, సెప్టెంబర్ 5: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంఈవో సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. తిప్పనపల్లి జీపీఎస్‌లో వేడుకను హెచ్ఎం వీరన్న నిర్వహించాడు.

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 5: ఇల్లెందులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పాఇంచారు.

జూలూరుపాడు, సెప్టెంబర్ 5: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

టేకులపల్లి, సెప్టెంబర్ 5: మండలంలోని బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి కాంప్లెక్స్ హెచ్ఎం గుగులోత్ జగన్ నివాళి అర్పించారు.

చుంచుపల్లి, సెప్టెంబర్ 5: రుద్రంపూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో సర్వేపల్లి చిత్రపటానికి హెచ్ఎం బాలాజీ పూలమాల వేసి నివాళి అర్పించారు.

5పీఎల్ఎన్‌రూరల్2: పాల్వంచ రూరల్: సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని జగన్నాథపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంఈవో శ్రీరామ్మూర్తి తదితరులు సన్మానించారు.

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 5: ఉమ్మడి గుండాల మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు పొందిన వారికి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు సన్మానించి అభినందించారు.

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆళ్ళపల్లి జడ్పీఎస్ఎస్‌లో హెచ్ఎం. శాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

గుండాల, సెప్టెంబర్ 5: గుండాల మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని వాసవీ క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల ఆధ్వర్యంలో నిర్వహించారు.

సారపాక, సెప్టెంబరు 5: సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల్లో సంస్థల చైర్మన్ బీఎన్ఆర్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

చర్ల, సెప్టెంబర్ 5: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వాణీ విద్యానికేతన్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ మొగిలిశ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయురాలు మైనేని పద్మజ ఘనంగా సన్మానించారు.

పెరుగుతున్న గోదావరి..

భద్రాచలం వద్ద 45.5 అడుగులకు చేరిన నీటిమట్టం

పాల్వంచ రూరల్ : కిన్నెరసాని నుంచి విడుదలవుతున్న వరద

చర్ల : తాలిపేరు ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబర్ 5 : ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతితో భద్రాచలం వద్ద నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. గురువారం ఉదయం 6 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43.6 అడుగుల వద్ద ప్రవాహం ఉండగా.. సాయంత్రం 6 గంటల వరకు కొంచెం కొంచెం పెరుగుతూ 45.5 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. గంటగంటకూ పెరుగుతున్న వరద ప్రవాహంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రి వరకు ఒకటి, రెండు అడుగులు పెరిగి నిలకడగా ప్రవాహం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

కిన్నెరసాని నుంచి నీటి విడుదల

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5: కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి గురువారం 28,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. కిన్నెరసాని ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు గురువారం ఉదయం భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి చేరింది. పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులు. ఇన్‌ఫ్లో 20,000 క్యూసెక్కులు ఉంది. నాలుగు గేట్లు ఎత్తి వేసి 28,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.

చంద్రుగొండలో జోరువాన

చంద్రుగొండ, సెప్టెంబర్ 5: మండలవ్యాప్తంగా గురువారం తెల్లవారుఝాము నుంచి మధ్యాహ్నం వరకు జోరు వాన కురిసింది. తిప్పనపల్లి ఎదుళ్ల వాగు, రావికంపాడు వాగు, చంద్రుగొండలోని లంకల వాగు, బాలియతండా వాగు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రదేశాల్లో, పంట చేలల్లో వర్షపు నీరు నిలిచింది. ఐదు రోజుల నుంచి నిరంతరాయంగా వానలు కురుస్తుండడంతో తమ పంటలు దెబ్బతింటాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న తాలిపేరు

చంద్రుగొండలోని వీధిలో నిలిచిన వర్షపు నీరు

చర్ల, సెప్టెంబర్ 5: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. అప్రమత్తమైన అధికారులు గురువారం సాయంత్రం ఆరు గంటలకు 22 గేట్లు పూర్తిగా ఎత్తి 99,257 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు.

వాగు నుంచి క్షేమంగా ఒడ్డుకు

నీటిలో చిక్కుకున్న వారిని ఒడ్డుకు చేర్చిన వారితో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5: గల్లంతైన వ్యక్తిని గాలించేందుకు వాగులోకి వెళ్లిన ఐదుగురు నీటిలో చిక్కుకుపోయారు. వారిని రక్షణ దళాలు క్షేమంగా బయటకు తీసుకొచ్చాయి. కిన్నెరసాని– ముర్రేడు వాగుల మధ్య బుధవారం ఏడుగురు పశువుల కాపరులు చిక్కుకున్నారు. అధికారులు అదే రోజు రాత్రి ఆరుగురిని ఒడ్డుకు చేర్చారు. జారె సాయి అనే వ్యక్తి గల్లంతయ్యాడు. అతనిని వెతికేందుకు బూర్గంపాడు మండలం కృష్ణసాగర్‌కు చెందిన లవకుమార్, దంతెలబోర గంగదేవిగుప్పకు చెందిన సోడే వెంకటరత్నం, సోయం వెంకటేశ్వర్లు, సోడే జాని, కుంజా భద్రం కలిసి కిన్నెరసాని వాగులోకి దిగారు. వారు వెళ్లినప్పుడు తక్కువగా ఉన్న నీటి ప్రవాహ ఉధృతి.. కొద్దిసేపటి తర్వాత పెరిగింది. దీంతో వారు సోంపల్లి నడిగడ్డపై చిక్కుకున్నారు. సెల్‌ఫోన్ల ద్వారా తమ గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు చేరింది. ఆయన వెంటనే కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలను అప్రమత్తం చేశారు. వారు దంతెలబోర చేరుకుని నీటిలో చిక్కుకున్న వారికి డ్రోన్ల సాయంతో ఆహార పొట్లాలు, మంచినీరు పంపించారు. వారిని బయటకు తెచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. కేటీపీఎస్ అధికారులు కిన్నెరసాని గేట్లను దింపించారు. ఆ తర్వాత, నీటిలో చిక్కుకున్న వారిని రక్షణ బృందాలు క్షేమంగా ఒడ్డుకు చేర్చాయి.

బస్ షెల్టర్ ప్రారంభం

రామవరం, సెప్టెంబర్ 5: రుద్రంపూర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సింగరేణి నిర్మించిన బస్ షెల్టర్‌ను కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు గురువారం ప్రారంభించారు. దీనిని త్వరగా నిర్మించిన ఏజీఎం (సివిల్) సీహెచ్ రామకృష్ణ బృందాన్ని అభినందించారు. అధికారులు కోటి రెడ్డి, శివకేషవరావు, దుర్గాప్రసాద్, నాయకులు గట్టయ్య, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని రేపల్లెవాడ, చల్లసముద్రం పంచాయతీల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం పర్యటించారు. పంట నష్ట పరిహారం త్వరగా అందేలా చూస్తానని బాధిత రైతులకు హామీ ఇచ్చారు.

డిమాండున్న కోర్సులకే ప్రాధాన్యమివ్వాలి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 5: డిమాండ్ ఉన్న కోర్సులకే ప్రాధాన్యమివ్వాలని సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. 2024–25 సంవత్సరానికి నిర్వహించనున్న వృత్తి శిక్షణ తరగతులపై సేవా సభ్యులు, శిక్షకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఉపరితల గని నిర్వాసిత ప్రాంతాల్లోని అర్హులైన యువతులను గుర్తించి, శిక్షణ తరగతుల సమాచారం ఇవ్వాలన్నారు. సేవా బాధ్యులు విజయసుందర్, సులక్షణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల తనిఖీ

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 5: సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లను ఎంపీడీవో ధన్‌సింగ్ గురువారం తనిఖీ చేశారు. సదుపాయాలపై సిబ్బందితో మాట్లాడారు. ఎంపీవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం..

వరద ముంపునకు గురైన పాలాన్ని పరిశీలిస్తున్న ఏవో శంకర్

సారపాక, సెప్టెంబరు 5: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా వరద ముంపునకు గురైన పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేస్తున్నామని ఏవో శంకర్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఇప్పటివరకు వరి, పత్తి పంట నష్టం సుమారు 1230 హెక్టార్లు ఉంటుందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏవో తెలిపారు.

మొక్క నాటిన చిన్నారి

మొక్క నాటుతున్న డీఎఫ్‌వో, చిన్నారి విశ్వామిత్ర చౌహాన్

చుంచుపల్లి, సెప్టెంబర్ 5: ప్రకృతి మిత్ర ఫౌండేషన్ బాధ్యుడైన ఐదేళ్ల చిన్నారి విశ్వామిత్ర, తన తండ్రి మూడ్ జయరాం, డీఎఫ్‌వో కృష్ణతో కలిసి గురువారం సెంట్రల్ పార్కులో మొక్కలు నాటాడు. ఆ చిన్నారిని డీఎఫ్‌వో అభినందించారు.

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

టేకులపల్లి, సెప్టెంబర్ 5: గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరని ఎస్సై పొగుల సురేష్ అన్నారు. వినాయక మండప కమిటీలతో ఆయన గురువారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు. పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని చెప్పారు. ఉత్సవాలు నిర్వహించడం ద్వారా పోలీసులకు సహకరించాలని కోరారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

సుదర్శన హోమంలో అర్చకులు

బూర్గంపహాడ్(భద్రాచలం), ఆగస్టు 29: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

వైభవంగా సుదర్శనహోమం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు సుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం సుదర్శన హోమం చేపట్టారు.

రామయ్య సన్నిధిలో ఎంపీ బలరాంనాయక్

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబరు 5: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ గురువారం దర్శించుకున్నారు. ఆయన ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించగా అర్చకులు గర్భగుడిలో స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో రమాదేవితో పాటు అర్చకులు, నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం గాలింపు

సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ అధికారులు

సారపాక, సెప్టెంబరు 5: పాల్వంచ మండలం దంతెలబోర గ్రామం వద్ద కిన్నెరసాని, ముర్రేడు వాగులు కలిసే చోట ఏడు గురు పశువుల కాపర్లు వరదనీటిలో చిక్కుకోగా ఒకరు గల్లంతైన విషయం విధితమే. గల్లంతైన వ్యక్తి ఉప్పుసాకకు చెందిన సాయిగా గుర్తించిన అధికారులు ఆ ప్రాంతంలో అటు పాల్వంచ, ఇటు బూర్గంపహాడ్ అధికారులు ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపడుతున్నారు. సాయంత్రం వరకు తహసీల్దార్ ముజాహిద్, డీటీ రాంనరేష్, ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, సిబ్బంది సంపత్ అక్కడే ఉండి పర్యవేక్షణ చేశారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన డీటీ రాంనరేష్, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు

సారపాక, సెప్టెంబరు 5: మండలంలో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని డీటీ రాంనరేష్ హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ ముజాహిద్ ఆదేశాల మేరకు వారు మండల పరిధిలోని సారపాక భాస్కర్‌నగర్ డబుల్‌బెడ్‌రూం సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికావడంతో ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్యతో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 5: కొత్తగూడెం 16వ వార్డులో గురువారం వైద్య శిబిరం ఏర్పాటైంది. దీనిని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి సందర్శించారు. కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, ఏఎన్ఎం అనురాధ, ఆశ వర్కర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 5: మండలంలోని అబ్బుగూడెంలో గురువారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితులకు వైద్య పరీక్షలు చేసి, మందులు ఇచ్చారు.

చెక్కులు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్ద చెక్కులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పంపిణీ చేశారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణదానం

పాల్వంచ, సెప్టెంబర్ 5: గుండెపోటు వచ్చిన వ్యక్తికి స్నేహితుడు సీపీఆర్ చేసి ప్రాణాలు నిలిపాడు. పట్టణంలోని గట్టాయిగూడేనికి చెందిన కడలి సత్యనారాయణ. అతని స్నేహితుడు కాంపెల్లి కనకేష్ (పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షుడు) బుధవారం నడుచుకుంటూ వెళ్తున్నారు. సత్యనారాయణ నడుస్తూ నడుస్తూనే ఒక్కసారిగా కుప్పకూలాడు. పక్కనే ఉన్న కనకేష్ వెంటనే సీపీఆర్ చేశారు. కొద్దిసేపటి తర్వాత సత్యనారాయణ లేచి కూర్చున్నాడు. ఆయనను పాల్వంచలోని ప్రైవేట్